GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
ఆదివారం 26-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# భాషా భావం వేరైనా
# దేవుడు ఒక్కడే.

**జైన్ విగ్రహాలు పోతే మా గ్రామానికి అరిష్టం..జైన విగ్రహాలను తీసుకెళ్లేందుకు మేము ఒప్పుకోం.**

- ఎల్లకొండలో పురాతన జైన విగ్రహాలు పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్..
- జైన మతస్థుల గ్రామంలో లేరు..ఆ విగ్రహాలు పూజకు నోచుకోకుండా ఉండడం బాధాకరం కలెక్టర్..
- జైన మతస్తులు ఉన్న చోటికి విగ్రహాలు తరలిస్తే బాగుంటుంది..
- ఎల్లకొండ గ్రామస్తుల అభిప్రాయాని సేకరించిన కలెక్టర్
- ఇక్కడే జైన దేవాలయాన్ని నిర్మిస్తే పూజలు చేస్తాం.అభిప్రాయం తెలియజేసిన గ్రామస్తులు.
- గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు జన విగ్రహాల నిర్వహణకు కృషి చేయాలి : ఎమ్మెల్యే కాలే యాదయ్య.
- జైన మతస్తులతో మాట్లాడి త్వరలో అభిప్రాయం తెలియజేస్తా: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..

6లో

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఎల్లకొండ గ్రామంలోని శివపార్వతుల దేవాలయంలో ఉన్న పురాతన జన విగ్రహాలను పరిరక్షిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో ఉన్న శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయంలో ఉన్న జైన విగ్రహాలను తీసుకు వెళ్లేందుకు గ్రామస్తులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిక్ జైన్,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి పాల్గొని పార్వతీ

### ఇది పాఠశాల అంటే ఎవరు నమ్మరు...
# అధికారులు ఉన్నారా..? లేరా..?

- చినుకు పడితే అంతా చిత్తడే..
- పాఠశాల.. లేక పడాబడిన బంగ్లా నా..?
- ఈ చిత్రం విద్యాధికారికి, మండల అధికారులకు, రాజకీయ నాయకులకు కనబడడం లేదా..?
- ఒకవేళ కనబడిన మనకెందుకులే అనుకుంటున్నారా..?

5లో

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి :** మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చలవతో నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి కేతేపల్లి క్రాస్ రోడ్ వరకు 24 కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు వరుసల రోడ్ వెడల్పు, డ్రైనేజ్ పనులకు గాను, మండల పరిధిలోని పసునూరు గ్రామం నుండి వెంకటం పేట మీదుగా సాగర్ రోడ్డు వరకు రెండు వరుసల రోడ్ కు 25 కోట్ల రూపాయలతో వ్యయంతో మంజూరు చేయించడం జరిగింది. నూతనంగా మంజూరైన రోడ్ లను శనివారం నాంపల్లి మండల కేంద్రంలో నిర్మించనున్న నాంపల్లి పట్టణలో నాలుగు వరుసల రోడ్డు వెడల్పు పనులు డ్రైనేజీ, ఫుట్ పాత్, స్ట్రీట్ లైటింగ్, జంక్షన్ మెరుగుదల నిర్మాణ పనులను, అదేవిధంగా పసునూరు గ్రామం నుండి వెళ్లే సాగర్ రోడ్డు వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, మండల తహసిల్దార్ గుగులోతు దేవ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పెద్ది రెడ్డి సంజీవరెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, నాంపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య, ఎస్ కే చాంద్, వీరమల్ల సందీప్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు నేతల్ల కొండల్, వివిధ గ్రామాల మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన సీసీ రోడ్డు పనులు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**



**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో నూతన సీసీ రోడ్డు పనులు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. గగన్‌పహాడ్‌లో భారత్ యూత్ క్లబ్ యువకులు, స్థానికుల విజ్ఞప్తి మేరకు అభివద్ధి పనుల్లో భాగంగా నూతన సీసీ రోడ్డు పనులు, అదే విధంగా పెండింగ్‌లో ఉన్న పలు పనులపై జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు సాంక్షన్ అయ్యి అర్ధాంతరంగా ఆగిపోయిన 50 లక్షల రూపాయలు విలువ గల సీసీ రోడ్డు పనులు పునప్రారంభించడం జరిగిందన్నారు. దీన్ని ద్వార దాదాపు గగన్‌పహాడ్ నలుమూలలలో బస్తీలలో రోడ్డు వేస్తారని ఇంకా మిగిలి ఉన్న పలు చోట్లలో సెకండ్ ఫేస్‌లో పనులు ప్రారంభమవుతాయన్నారు. నాణ్యతలోపాలు పాటిస్తూ ఎక్కడ రాజీ పడకుండా నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా అవసరమున్న చోట భూగర్భ డ్రై నేజీ వ్యవస్థ పైపులైన్ నూతన పైపులైన్‌ల కోసం అధికారులచే పర్యవేక్షించడం జరిగిందన్నారు. అదే విధంగా హైవే రోడ్డు ప్రాంగణం సరిహద్దులో రోడ్డు దెబ్బతిని ప్రజలు రాకపోకలకు వాహనాదారుల ఇబ్బందిగా ఉందని ఈ విషయాన్ని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారితో కలిసి ఆర్‌అండ్‌బీ డిపార్ట్‌మెంట్ సిబ్బందితో మాట్లాడి వీలైనంత తొందరగా పనులు ప్రారంభమైయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. నూతన రోడ్డు వేయిస్తున్న కార్పొరేటర్‌కు ఈ సందర్భంగా స్థానికులు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారత్ యూత్ క్లబ్ కమిటీ సభ్యులు, స్థానిక బస్తీ నాయకులు, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జీహెచ్ఎంసీ ఏఈ నర్సింహ్మామూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, హెచ్ఎండబ్ల్యుఎస్అండ్ఎస్‌బీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి

**సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**బెల్ట్ షాప్ లో 29.10 లీటర్ల లిక్కర్ స్వాధీనం**



**మందమర్రి టౌన్ అక్టోబర్ 25 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని యాపల్,అంగడి బజార్ ఏరియాలలో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కిల్ సబ్-ఇన్స్పెక్టర్లు,సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించి, స్థానిక ప్రజలతో మాట్లాడామని పేర్కొన్నారు. సరైన వాహన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని అదేవిధంగా,ఒక బెల్ట్ షాపులో అక్రమంగా విక్రయిస్తున్న 29.10 లీటర్ల లిక్కర్‌ను(19,897/- రూపాయల విలువగల) స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసామని అన్నారు.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నాయనే అనుమానం ఉన్న ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు కూడా నిర్వహించామని తెలిపారు.నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని గ్రామాలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన తెలిపారు.మత్తుపదార్థాలైన గంజాయి సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని ఎవరైనా గుడుంబా తయారు చేసినా లేదా అమ్మినా వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, వాట్సాప్ కాల్స్‌కు స్పందించవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, దేవపూర్ ఎస్సై గంగారం, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు, మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీనివాస్ మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా అధ్యక్ష పదవి రేసులో కాంపెల్లి సమ్మయ్య ముందంజ

**మందమర్రి టౌన్ అక్టోబర్ 25 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రేసులో మందమర్రి సింగరేణి సీనియర్ కార్మిక నేత కాంపెల్లి సమ్మయ్య కు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఐ ఎన్ టి యు సి నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సింగరేణి కార్మిక నేతగా సుదీర్ఘ అనుభవం ఉండటం తదితర కారణాల వల్ల అధిష్టానం పరిశీలనలో అతని పేరు ముందంజలో ఉన్నదని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు ఆ పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టిందన్నారు.ఈ నెల 17 వరకు ఆశావాదులు దరఖాస్తు చేసుకున్నారని.ఈ దరఖాస్తులను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐ సి సి ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షీ నటరాజన్ లు పరిశీలిస్తున్నారని సూచించారు.డీసీసీ అధ్యక్ష పదవి అర్హతలకు ఈ సారి ఆ పార్టీ అధిష్టానం పలు నిబంధనలు విధించిందని తెలిపారు. ఐఎన్ టియుసి కేంద్ర ఉపాధ్యక్షునిగా బెల్లంపల్లి రీజియన్ లో సమ్మయ్యకు విస్తృత పరిచయాలున్నాయి ఇది కూడా ఆయనకు కలిసి వచ్చే అవకాశం ఉన్నదని చెప్పారు.జిల్లాలో నలుమూలలున్న కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొనిపోయే నాయకుడు అని అన్నారు.కాంపెల్లి సమ్మయ్యకే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రావాలని ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏకల సత్యనారాయణ, ఆరకొండ ఆంజనేయులు మందమర్రి ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, నూనె సాంబయ్య కేకేఓసి ఫిట్ సెక్రెటరీ, డి మల్లికార్జున్ కేకే ఓ సి అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ, జే నరసింహారెడ్డి ఐ ఎన్ టి సి నాయకులు, వీళ్లు ఏఐసీసీ ఇన్చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు బస్తీలలో పర్యటన

**మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బస్తీలు, కాలనీలలో పర్యటిస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ వెల్లడించారు. శుభం గ్రీన్స్‌లో శనివారం ఆయన పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గోతులమయంగా రోడ్లు, డ్రనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఆయన దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. దీంతో ఆయన కమిషనర్‌తో పాటు డిఈఈ అధికారులకు ఫోన్ చేసి సమస్యలను వివరించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లేష్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్‌టీపీ నిర్మాణంపై ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్(ఎస్‌టిపి) నిర్మించవద్దని కాలనీల వాసులు కోరుతున్నారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వమించనున్న ప్రజా విచారణ సమావేశానికి వారిఅభిప్రాయాలు తెలిపేందుకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్‌టిపి ప్రజా విచారణ సమావేశానికి సంబంధించిన అంశంపై తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు వెళ్లడం జరిగిందన్నారు. కానీ సమావేశ సమయాన్ని తక్షణము ముందుకు మార్చడం వలన, సంబంధిత కాలనీల ప్రతినిధులు, నిర్ణయించిన సమయానికి హాజరుకాలేక పోయామన్నారు. వేగంగా కలెక్టరేట్‌కి చేరుకునే ప్రయత్నం చేసినప్పటికి కలెక్టర్‌కి అత్యవసర సమావేశాలు ఉన్నందున ఈ సమావేశం నిర్ణయించిన సమయానికి నిర్వహించలేకపోదని కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది తెలపడం జరిగిందన్నారు. ఈ నేపథ్యలో కలెక్టర్ సూచన ప్రకారం వచ్చే వారం అందరికీ అనుకూలమైన సమయానికి ఎస్‌టిపి ప్రజా విచారణ సమావేశాన్ని పుననిర్వహించవలసిందిగా తాము వినయ పూర్వకంగా అభ్యర్థిస్తున్నామన్నారు. మా కాలనీల ప్రతినిధులు ఈ ముఖ్యమైన చర్చలో పాల్గొనడానికి ఆసక్తిగా ఉన్నారన్నారు. పుననిర్వహిత సమావేశం ద్వారా అన్ని వర్గాల అభిప్రాయాలు సమగ్రంగా వినిపించడబతాయని విశ్వసిస్తు న్నామన్నారు. అదనంగా సంబంధిత అన్ని కాలనీల ప్రతినిధులు ఇప్పటికే సమావేశాన్ని పుననిర్వహించవలసిందని కోరుతూ లేఖ సమర్పించామన్నారు. తమ అభ్యర్థనను సానుకూలంగా పరిగణించి, ప్రజా విచారణ సమావేశం కొత్త తేదీని వీలైనంత త్వరగా తెలపాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మంఖల్ పారిశ్రామిక వాడ...!

- ఆయిల్ కంపెనీల నుండి వెలువడుతున్న కలుషిత విష రసాయనాలు
- దట్టమైన పొగతో వాతావరణాన్ని కలుషితం చేస్తున్న పలు కంపెనీలు
- కలుషితమైన నీరు రోడ్డు పై వదలడంతో దుర్వాసన తో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?
- నిఘా వ్యవస్థ నిద్రిస్తే.... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ పారిశ్రామిక వాడలో పుట్టగొడుగుల్లా వెలిసిన ఆయిల్ కంపెనీలు ఎలాంటి నిబంధనలు పాటించకుండా నిబంధనలు గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ యదేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. నిబంధనాల ప్రకారం కంపెనీల నుండి వచ్చే వ్యర్థ రసాయనాలను ఎస్ టి పి ట్యాక్ లో నిల్వ చేసి ట్యాంకర్లతో దూర ప్రాంతాలకు తరలించి అక్కడ వదిలేయాలి కానీ అలా చేయకుండా కంపెనీలు నుండి వచ్చిన కలుషితమైన నీరు,వ్యర్థమైన ఆయిల్ ను పైప్ లైన్ ద్వారా మహేశ్వరం వెళ్ళే ప్రధాన రోడ్డు పక్కనుండి వరదల పారూకుంటూ మంఖల్,తుక్కుగూడ నుండి వాగు ద్వారా రావిర్యాల పెద్ద చెరువులో కలుస్తున్నాయి. అలా కలుషితమైన నీరు పడుతుండగా మహేశ్వరం వెళ్ళే వాహనదారులు భరించలేని దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలో ఉన్న ప్రజయ్ కౌంటీ విల్లలలో నివాసముంటున్న ప్రజలు దుర్వాసన,దోమలతో భరించలేక పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారికి ఫోన్ చేసిన స్పందించకుండ ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రావిర్యాల పెద్ద చెరువులో కలుషితమైన నీరు,రసాయనాలు కలవడంతో చెరువులోని నీరు కలుషితమై చేపలు చనిపోతున్నాయని గంగపుత్రులకు తీవ్ర నష్టం కలుగుతుందని గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుంటి గణేష్ ఆరోపిస్తున్నాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కంపెనీల పై చర్యలు తీసుకోవాలని,లేనిచో కంపెనీలు మూసి వేసేవరకు న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ యదేచ్ఛగా వ్యాపారాలు చేస్తూ కోట్లు యజమానూలు దండుకుంటూ రోగాలు ప్రజలకు పంచుతున్న పలు కంపెనీల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పథకాలను,చట్టాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం

- ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మాడుగులపల్లి:లిఎన్ని చట్టాలు వచ్చినా కూడా మహిళలపై,బాలికలపై అత్యాచారాలు, అగత్యాలు రోజురోజుకి పెరుగుతూనే వస్తున్నాయి వీటిని నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయి అని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు... అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభల సందర్భంగా నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి స్థానిక ఐద్వా సంఘం సభ్యులతో కలిసి మండల కేంద్రంలోని మహిళల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఐద్వా 14 వ మహాసభల గురించి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ... మహిళలపై, బాలికలపై, హత్యలు, అత్యాచారాలు నేటికీ పెరిగి పోతూఉన్నాయి. ఎన్ని చట్టాలు వచ్చినా కూడా రోజురోజుకీ అగత్యాలు పెరుగుతున్నాయి. డ్రగ్స్, మద్యం మత్తులో ఈ నేరాలు జరుగుతున్నాయి అన్నారు. వీటిని నియంత్రించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయి అన్నారు. ఇంకా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇస్తానని చెప్పారు. కానీ ఇప్పటికి కూడా ఇవ్వలేదు, అకాల వర్షాలతోటి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు మద్దతు ధర లేదు తడిసిన ధాన్యాన్ని గవర్నమెంట్ రేటు ప్రకారంగా కొని వెంటనే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు... చట్టాల్ని పకడ్బందీగా అమలు చేయాలి,మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు అన్నారు. ఆర్థికంగా వెనకబడి పోతున్నారు అన్నారు. సరైన తిండి తినలేక గర్భిణీ స్త్రీలు రక్తహీనతకు గురవుతున్నారు అన్నారు. నిత్యవసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి , జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన రెడ్డి, మాడుగులపల్లి మండల కార్యదర్శి తంగేళ్ల నాగమణి, వేములపల్లి మండల కార్యదర్శి అని రెడ్డి మాధవి, తదితరులు పాల్గొన్నారు...

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండి చట్టానికి లోబడి నడుచుకోవాలని కల్వకుర్తి సీఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో అమరవీరుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో ప్రతిరోజు జరిగే సేవల గురించి, పోలీసుల విధుల గురించి, సీసీటీవీ,100 డయల్, ఉమెన్ సేఫ్టీ, చట్టాలపై అవగాహన, పోలీస్ వైర్లెస్ కమ్యూనికేషన్, షి టీమ్స్ గురించి పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సిపిఎం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ నిర్మించిన నూతన భవనాన్ని ఈనెల 10 న ప్రారంభించడం జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి తెలిపారు. శనివారం రోజున సిపిఎం కార్యాలయంలో గ్రామ శాఖ సహాయ కార్యదర్శి రోండి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిర్పంగి స్వామి మాట్లాడుతూ వర్కట్పల్లి గ్రామంలో సిపిఎం డివిజన్ నాయకులు అమరజీవి గూడూరు బుచ్చి రెడ్డి స్మారకార్థం నిర్మించిన సిపిఎం గ్రామ శాఖ కార్యాలయాన్ని నవంబర్ 10 వ తేదీన ప్రారంభించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్,తో పాటు జిల్లా మండల నాయకత్వం హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ బృందం చేత గ్రామంలో వీర తెలంగాణ మరియు ఇతర నాటకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నవంబర్ 8 న వ్యాసరచన మరియు పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, చేగురి నరసింహ, మాడుగుల వెంకటేశం, గోగు కిష్టయ్య,రోండి రాములు, మాడుగుల లచ్చయ్య, చేగురి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, అక్టోబర్ 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోనీ నేలపట్ల గ్రామానికి చెందిన చెన్నూరీ శ్రీశైలం అనారోగ్యంతో వారం రోజుల క్రితం మరణించారు వారి కుటుంబాన్ని పద్మశాలి కులస్తులు పరామర్శించి 18500/- రూపాయలు శ్రీశైలం కుమారుడు చెన్నూరు సత్యం కుటుంబానికి అందజేశారు. పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెం రాములు వారి వంతు సహాయంగా 50కేజీల బియ్యం , 2000/- రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తడక రామాంజనేయులు , గుర్రం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ , తడక చిరంజీవి , గంజి లింగేష్ , సురేష్ , భాస్కర్ , తడక ఆంజనేయులు , శ్రీనివాస్ , శ్రీరాములు , వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ‌తోనే రజకుల అభివృద్ధి ? ఎజ్జ రాజయ్య

సీఎం ఇందిరమ్మ కలలను సాకారం చేయాలన్న కాసర్ల సురేష్

**గోదావరిఖని, అక్టోబర్ 25(క్రైమ్ మిర్రర్):** రజక కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఎస్సీ జాబితాలో చేర్చితేనే సాధ్యపడుతుందన్న ఎజ్జ రాజయ్య. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షురాలు మడికొండ ఓదక్క,రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు కాసర్ల సురేష్ , ప్రధాన కార్యదర్శి మునిగంటి సంపత్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన జిల్లా నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర కళామండలి అధ్యక్షులు ఎజ్జ రాజయ్య ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ 56/1984 ఆర్డినెన్సును దేశవ్యాప్తంగా అమలుచేసి అంటరానితనాన్ని ఎదుర్కొంటు , సమాజానికి సేవా చేస్తు అభివృద్ధికి నోచుకోక అవమానాలు భరిస్తున్న దోభీల కష్టాలను గుర్తించి వారిని ఎస్సీ జాబితాలో చేర్చాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ఆనాటి ప్రధానమంత్రి ఇందిరమ్మ కలలను సాకారం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. జిల్లా అధ్యక్షురాలు మడికొండ ఓదక్క మాట్లాడుతూ 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని మాట్లాడిన నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కలలను సాకారం చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, పార్లమెంట్లో ఎంపీలు ఎస్సీ అంశంపై మాట్లాడటం జరిగింది కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని వాపోయారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

భక్తులతో కిటకిటలాడిన నాగులమ్మ దేవాలయం.

**క్రైమ్ మిర్రర్,మంగపేట:**మండల వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి పుట్టల్లో పాలు పోసి నాగదేవతకు పూజలు చేశారు. మండలంలోని లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ ఆలయంలో నాగులచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. పండుగను పురస్కరించుకుని చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తెల్లవారుజాము నుండే కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకోగా భక్తులతో కిటకిటలాడింది. భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ నాగులమ్మ పుట్టకు,కంకనాగుల పుట్టకు ప్రత్యేక పూజలు చేసి పాలు,పండ్లు,గుడ్లు,రకరకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి శ్రీ నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# వడ్లు కొనుగోలు లేదు... రోడ్డు ఎక్కిన రైతన్నలు

అద్దంకి - నార్కట్పల్లి రహదారి పై భారీగా ట్రాఫిక్ జామ్..

స్థానిక తహసిల్దార్ వచ్చేంతవరకు ధర్నా విరమించం

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** ఐకెపి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు జరగడంలేదని అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన చెంది అద్దంకి నార్కట్పల్లి రహదారిపై రైతులు బెటాయించి ధర్నాకు చేస్తున్న ఘటన మాడుగులపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది... నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యాన్ని తరలించి దాదాపుగా నెల రోజులు కావస్తున్న అక్కడ సిబ్బంది ధాన్యం కొనుగోలను చేయడం లేదని ఆవేదన చెందుతూ శనివారం అద్దంకి నార్కట్పల్లి హైవేపై కేటాయించి రైతులు ధర్నాను కొనసాగిస్తున్నారు.. దీంతో రహదారిపై ఇరువైపులా వాహనాలు ఎక్కడి ఎక్కడ ఆగిపోయి భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది.. నెలరోజులు కావస్తున్న కాంటాలు వేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. వర్షాలకు ధాన్యం పూర్తిగా తడిసి మొలకలు వెతుకుతున్నాయి. ఐకెపి సిబ్బందిని కాంటాలు వేయమని అడిగితే ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. తడిసిన ధాన్యం



కుప్పలను ఆరబెట్టినప్పటికీ కూడా కొనుగోలు కొనసాగించకపోవడంతో రైతుల అగ్రహం కట్టలు తెంపుకుంది.. దీంతో ఒక్కసారిగా రైతులందరూ రోడ్డుపైకి బేటాయించి నిరసన వ్యక్తం చేశారు.. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారికి నచ్చుజెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.. స్థానిక తహసిల్దార్ తక్షణమే మా వద్దకు వచ్చి మా సమస్యకు పరిష్కారాన్ని చూపాలని లేకుంటే ఈ ధర్నాను విరమించేది లేదని రైతులు చెబుతున్నారు... అనంతరం అధికారుల హామీతో నిరసనను విరమించారు రైతులు...

# కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న ప్రభుత్వాలు




సిఐటియు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ ల పేరుతో కార్మికుల శ్రమను దోసి పెద్ద పెద్ద కార్పొరేట్ పెట్టుబడి దారి శక్తులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండుఅన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ ఫంక్షన్ హాల్లో సిఐటియు వలిగొండ మండల 11 మహాసభ కొండే నరసింహ,మొ గిలిపోక ఎల్ల స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ స్వాతంత్రం రాక ముందుకు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక చట్ట సవరణతో నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకువచ్చి కార్మిక చట్టాలను రద్దు చేయడం జరిగింది. ఈ చట్టాలు రద్దు చేయడం వల్ల కార్మికులు సంఘం పెట్టే హక్కును కోల్పోతున్నారు, యాజమాన్లను అడిగే హక్కు లేకుండా శ్రమ దోపిడికి గురవుతున్నారు. కార్మికులు ఎంతో మంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని బదులుగా 12 గంటల పని విధానాన్ని ముందు తీసుకొచ్చింది, ఇప్పటికీ బీజేపీ పాలిత ప్రాంతాల్లోఈ 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈచట్టం వల్ల కార్మికులు పూర్తిగా శ్రమ దోపిడికి గురైతున్నారు. లేబర్ కోడ్ లు రద్దుచేసేంతవరకు సిఐటియుగా పోరాటం కొనసాగుతుందని ఈ పోరాటాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం మెడల్ వంచాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు మేము అధికారంలోని రాగానే కార్మిక సమస్యలు పరిష్కరించి కార్మికుల కొండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక మాటలు చెప్పి అధికారంలో రాగానే మాటలు నీలముటలు అయ్యాయని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులకు జనవరి ఒకటి 2025 సంవత్సరం నుండి ప్రతినెల అకౌంట్లో వేతనాలు వేస్తామని పంచాయతీరాజ్ మినిస్టర్ సీతక్కచెప్పి ఇంతవరకు అమలు చేయకుండాకార్మికుల్ని మోసం చేసిందని అన్నారు. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం 23 మందితో నూతన సిఐటియు మండల కన్వీనింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిసిరిపంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గౌడ సురేష్, సీఐటీయూ మండల నాయకులు ఎడవెల్లి ఎల్లమయ్య, ఇక్కుర్తి రాములు, జన్ని జంగయ్య మల్ల బీరప్ప, ఆరూరు నరసింహ, పోలె పాక లలిత, చేగురి నగేష్,, చెరుకు అంజయ్య, తాళ్ల సత్తయ్య, ఉక్కుర్తి పుష్ప, బూడిద హేమలత, రేణుక, స్వామి, బర్రె లక్ష్మయ్య, సండ్ల శ్రీను, కొలగాని యాదయ్య, రాజు, పావురాల శ్రీను, ఉ క్కుర్తి స్వామి, పల్లెర్ల లక్ష్మయ్య, కుమార్, గాడి పెల్లి నరసింహ, సిర్పంగి శంకర్, బందల మైసమ్మ, బందల యాదమ్మ,కట్ట సాయిలు, బోడ వెంకటేశం,



# బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి

**కపిలవాయి దిలీప్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ, ఆర్ ఎల్ డీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆర్ ఎల్ డి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ కోరారు. సామాజిక తెలంగాణ ధ్యేయంగా దక్షిణ తెలంగాణ యాత్రలో కపిలవాయి దిలీప్ కుమార్ చేపట్టిన రథయాత్ర శనివారం కల్వకుర్తి పట్టణానికి చేరుకుంది. మహబూబ్నగర్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సామాజిక తెలంగాణ ధ్యేయంగా ఎస్సీ ఎస్టీ బీసీలు అందరికీ న్యాయం జరగాలని, ఆర్థికంగా రాజకీయంగా బీసీలు ఎదగాలని ఆకాంక్షించారు. అదే విధంగా రాబోయే కాలంలో బీఫాం లు అడిగే స్థాయి నుంచి బీఫాం లు ఇచ్చే స్థాయికి బీసీలు ఎదగాలని ఆశ భావం వ్యక్తం చేశారు. ఆర్ఎల్డి పార్టీ కచ్చితంగా సామాజిక న్యాయం పాటిస్తూ టికెట్లు ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు రాజేందర్, కానుగుల జంగయ్య, సదానందం గౌడ్, గోపాల్, రమేష్ బాబు, శ్రీనివాసులు, శేఖర్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల సంఖ్యను పెంచాలి

**కళాశాల, పాఠశాలల సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలి**

**అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి**

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్) అక్టోబర్ 25:** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని కందవాడ, పలుగుట్ట , నారాయణదాసుగూడ వార్డుకు గత నెల రోజులుగా బస్సు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ కంట్రోలర్ నీ అడిగితే అవును నెల రోజుల నుంచి బస్సు రావడం లేదని అన్నారు. వికారాబాద్ డిపో మేనేజర్ కాల్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది. ఈ సమస్యని పరిష్కరించాలని వికారాబాద్ డిపో మేనేజర్ కి పేర్కొన్నాము. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.





# ఇది పాఠశాల అంటే ఎవరు నమ్మరు...అధికారులు ఉన్నారా..? లేరా..?



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల చినుకు పడితే చాలు అంతా చిత్తడి చిత్తడి గా కనబడుతుంది.. ఇది పాఠశాలనా లేక హడాబడిన బంగ్లానా అన్నట్లు దర్శనమిస్తుంది. మండల అధికారులకు విద్యాధికారికి పలుసార్లు విన్నమించినప్పటికీ ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని రాజకీయ నాయకుల, అధికారుల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.. ఒకవైపు కోతుల బెడద తో, చినుకు పడితే చాలు అడుగుపెట్టనిల్లంతగా చిత్తడి చిత్తడి అవుతున్న పాఠశాల ను చూసి విద్యార్థులు అదలిపోతున్నారు. పాఠశాలకు వెళ్లాలంటేనే విరక్తి పుడుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకులు అనేకమార్లు స్కూళ్లను అభివృద్ధి చేస్తాం పాఠశాలలు దేవాలయ తో సమానమని గొప్పలు చెప్పడం కాదు ఆ మాటలను నిజం చేసి చూపించాలని విద్యార్థులు తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు.. మన ఊరు మనబడి కార్యక్రమంతో పాఠశాలలను అభివృద్ధి చేశాం అని గొప్పలు చెప్పడమే తప్ప అభివృద్ధి ఎంతవరకు జరిగిందో ఈ చిత్రం చూస్తే తెలిసిపోతుంది అని మండిపడుతున్నారు.. మైకుల ముందల గొప్పలు చెప్పడం కాదు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమస్యను పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. విద్యాధికారి మండల అధికారుల దృష్టికి ఈ సమస్యను పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ వారు పెడచెవిన పెడుతున్నారని తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు.. అధికారులే పట్టించుకోకపోతే మా పిల్లల భవిష్యత్తు ఏ విధంగా ముందుకు జరుగుతుంది అని ప్రశ్నిస్తున్నారు.. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలలకు క్రమం తప్పకుండా వెళ్లాలంటే పాఠశాలలో పాఠశాల చుట్టూ ప్రకృతి బాగుంటేనే వారు చదివినవి గుర్తుపెట్టుకోవడానికి ఆస్కారం ఉంటుంది. కానీ ఈ పరిస్థితిని చూసి ఏ తల్లిదండ్రులు ఇలాంటి పాఠశాలలకు పంపించాలంటే ఆసక్తి చూపకపోవడానికి మొదటి కారణాలుగా చెప్పవచ్చు.. ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య రోజుకి తగ్గుతుందంటే అధికారులు రాజకీయ నాయకులు ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవడం తో ప్రైవేట్ పాఠశాలలకు మొగ్గు చూపుతున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు అని పలువురు అభిప్రాయపడుతున్నారు.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి విద్యార్థులు పాఠశాలకు వెళ్లే విధంగా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు...

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి.

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** ఖరీఫ్ సీజన్ వరి కోతలు ప్రారంభమై దాదాపు నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని ఇది రైతుల పాలిట శాపమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు. సెప్టెంబర్ చివరి వారంలో వరి కోతలు ప్రారంభమైనప్పటికీ రైతులు వారి వారి పంట పొలాలను కోసి దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం దారుణమని ఒకవైపు అకాల వర్షాలతో తెలంగాణ రైతాంగం తల్లడిల్లిపోయి అన్నమో రామచంద్ర అంటూ ఆకాశం కేసి దిగులుగా చూస్తుంటే తెలంగాణ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టైనా లేదని విమర్శించారు. అకాల వర్షాలతో కోతకొచ్చిన వరి పొలాలు నేల వాలిపోతిన్నాయని కోసిన దాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో నిలువ చేస్తే కొనే నాథుడు లేక రైతులు అల్లాడిపోతున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని అకాల వర్షాల వల్ల తడిసిన రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అంతేకాకుండా గత రబి సీజన్లో సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాల్కు 500 రూపాయల చొప్పున ఇస్తామన్న బోనస్ ను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆదాయమే మార్గంగా తెలంగాణ రాష్ట్రంలో మద్యం షాపులకు గడువు విధించినప్పటికీ అనుకున్న రీతిలో ప్రభుత్వానికి ఖజానా చేకూరలేదని వారం రోజుల పాటు గడువు పొడిగించిన ప్రభుత్వం రైతుల విషయంలో నిర్లక్ష్యం వహించడం క్షమించరాని నేరం అని అన్నారుఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, కార్యదర్శి కదారి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగడి వాడి కేంద్రంలో ఇసిసి ఈడే ప్రోగ్రాం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఏపూరు గ్రామం 1%ఊ% 2 అంగన్వాడి సెంటర్లో ఇసిసి ఈడే ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ఏ సి డిపో వెంకటమ్మ హాజరు కావడం జరిగింది ఈ ప్రోగ్రాంలో



పిల్లలతో ప్రీస్కూల్ కార్యక్రమాలు చేయించి తల్లులకు చూయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు మరియు గర్భవతులు బాలింతలు అలాగే అంగన్వాడి టీచర్లు ధనలక్ష్మి ఎన్నసమ్మ తదితరులు పాల్గొన్నారు

# గాయత్రి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం రాఘవపురం గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చింతకాని మండల తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్, ఎస్ఐ వీరేందర్ పాల్గొని ప్రసంగించారు. తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ సమాజ సేవలో భాగస్వామ్యం కావాలన్నారు ఈ ప్రత్యేక శిబిరం లో విద్యార్థులు ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో గ్రామ ప్రజల సహకారంతో సేవ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్య నియమాలపై, చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఎస్ఐ వీరేందర్ మాట్లాడుతూ నేటి యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని, అవి పట్టణాలు దాటి పల్లెల్లో కూడా ప్రవేశించాయని వాటి వల్ల కలిగే అనర్థాలను గ్రామంలోని ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా అవగాహన కల్పించాలి అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ఎన్.ఎస్.ఎస్ పీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక శిబిరం ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో



గ్రామంలోని సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కొంతైనా కృషిచేసి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మాజీ సర్పంచ్ గోవిందరావు మాట్లాడుతూ ఏడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రత్యేక శిబిరం కు అవసరమైన సహకారాన్ని అందిస్తానని తెలియచేస్తూ విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ విజయమ్మ, గ్రామ సెక్రటరీ, ఏ.ఎస్.ఐ, కళాశాల డైరెక్టర్ కె కుటుంబరావు, కళాశాల పీఓ ఎస్.జయప్రద, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ వెంకట్ రాంరెడ్డికి కన్నీటి వీడ్కోలు

- సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు..
- జవాన్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య.

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** దేశ సరిహద్దుల్లో 8 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన ఆర్మీ జవాన్ కు కన్నీటి వీడ్కోలు పలికారు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం వట్టిమీనేపల్లి గ్రామానికి చెందిన మోముల వెంకట్ రాం రెడ్డి(27) ఆర్మీ జవాన్.కాగా విధుల్లో అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు.వెంకట్ రాంరెడ్డి మృతదేహాన్ని ఆర్మీ అధికారులు శనివారం ప్రత్యేక వాహనంలో స్వగ్రామానికి తీసుకువస్తుండగా మైతాభ్ ఖాన్ గూడకు మండల ప్రజలు, గ్రామస్తులు,యువకులు చేరుకొని ఆర్మీ జవాన్ వెంకట్ రాంరెడ్డి అంతిమయాత్ర నిర్వహించారు.వెంకట్ రాంరెడ్డి అమర హై అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు.సుమారు 6 కిలోమీటర్లు కొనసాగిన అంతిమయాత్ర అనంతరం ఆర్మీ అధికారులు జవాన్ భౌతికకాయాన్ని మోసుకొచ్చి ఇంటి ముందు వేదిక పై ఉంచగా,తల్లిదండ్రులు,తమ్ముడు,భార్య బంధువులు గుండెలవిసేలా రోదించారు.అనంతరం అశేష జనవాహిని మధ్య ఇంటి నుంచి అంతిమ యాత్రగా వెళ్లి,స్మశానాటిక వద్ద కుమారుడి చితికి తండ్రి నిప్పంటించగా,ఆర్మీ అధికారులు గౌరవ సూచకంగా గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు ముగించారు.



**ప్రముఖుల నివాళి..**

జవాన్ అనిల్ భౌతిక కాయం వద్ద చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,నివాళులర్పించారు.అదే విధంగా చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ భీంభరత్ సోషల్ మీడియాలో జవాన్ మూర్తి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అదే విధంగా నవాబ్ పేట్ పిఏసిఎస్ చైర్మన్ రాంరెడ్డి, గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,గ్రామ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ ప్రశాంత్ గౌడ్,మాజీ సర్పంచ్ భీంరెడ్డి,నాగిరెడ్డి,తదితర నాయకులు నివాళి అర్పించారు.

# నాంపల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి :** నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ మార్కెట్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మూడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఐ కే పి సెంటర్లో రైతులు పోసిన ధాన్యాన్ని పరిశీలించిన వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వరి ధాన్యాన్ని దళారుల నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు వరి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్ముకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పెద్ది రెడ్డి సంజీవరెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, నాంపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు పానుగంటి వెంకటయ్య, వీరమల్ల సందీప్, మండల తహసిల్దార్ గుగులోతు దేవ సింగ్, ఐ కే పి సెంటర్ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# భాషా భావం వేరైనా దేవుడు ఒక్కడే.

పరమేశ్వరుల దేవాలయాని సందర్శించి పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడుతూ..ఎంతో ప్రాముఖ్యత ఉన్న జైన విగ్రహాలు పూజకు నోచుకోకుండా ఉండిపోవడం బాధాకరమని అన్నారు.గ్రామంలో జైన మతస్థులు లేరని,ఆ విగ్రహాలకు పూజ విధానాలు జైన్ల పద్ధతిలో ఉంటాయని ఆయన అన్నారు.కాబట్టి ఆ విగ్రహాల ప్రాముఖ్యతను అందరికి తెలిసేలా జైన మతస్థులు ఉన్న చోటికి,హైదరాబాద్ తరలిస్తే బాగుంటుందని చెప్పారు.ఆ మతస్థులు ఉండే చోట ఆ విగ్రహాలు ఉంటె వారి పద్ధతి ప్రకారం ప్రక్షాళన చేసి పూజలు నిర్వహిస్తారని తెలిపారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ పురాతన దేవాలయంలో విగ్రహాలు వందల ఏళ్ల నుండి ఉన్నాయని చెప్పారు.ఆ విగ్రహాలు తీసుకెళ్తే ఊరికి అరిష్టం జరుగుతుందని చెప్పుకొచ్చారు.జైన్ దేవాలయాన్ని తీసుకుపోకుండా గ్రామంలోనే జైన్ దేవాలయం నిర్మిస్తే నిత్యం పార్వతీ పరమేశ్వరులకు ఎలాగైతే పూజలు నిర్వహిస్తున్నామో జైన్ దేవాలయంలో కూడా అలాగే పూజలు చేస్తామని గ్రామస్తులు తమ అభిప్రాయాన్ని కలెక్టర్ కి తెలియజేశారు.చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు జైన్ విగ్రహాల నిర్వహణకు కృషి చేయాలని కల్లెక్టర్ ను కోరారు.గ్రామంలో జైన దేవాలయ నిర్మాణం కోసం కృషి చేయాలని కలెక్టర్ కి తెలిపారు.ఏది ఏమైనా జైన విగ్రహాలను మా గ్రామం నుండి తీసుకువెళ్లడానికి ఒప్పుకునేది లేదని గ్రామస్తులు తేల్చి చెప్పారు.జైన దేవాలయ నిర్మాణానికి జైన మత పెద్దలతో మాట్లాడి వారి అభిప్రాయం తెలియజేస్తానని కలెక్టర్ గ్రామస్తులతో తెలియజేశారు.అనంతరము గ్రామ పరిసరాల్లో ఉన్న పురాతన శంభుని దేవాలయాన్ని,ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉన్న జైన్ మతస్థుల విగ్రహాలను పరిశీలించారు.ఈ కార్యక్రమమలో ఎంపిడివో అనురాధ ,తహసిల్దార్ బుచ్చయ్య,ఆలయ చైర్మెన్ పటోళ్ళ భరత్ రెడ్డి,పీఏసిఎస్ చైర్మన్ రాంరెడ్డి,గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్,గ్రామ మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి,గ్రామ పెద్దలు కిష్టారెడ్డి,గోపాల్ రెడ్డి,లక్ష్మారెడ్డి,సంతోష్ స్వామి,సత్యనారాయణ కొండల్ యాదవ్,లింగం,జంగయ్య, గోపాల్,పర్మయ్య,శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,యువకులు తదితరలు పాల్గొన్నారు.



# చేనేత రుణమాఫీ, భరోసా అమలు చేయాలని కార్మికుల ధర్నా



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చేనేత కార్మికులకు వెంటనే రుణమాఫీ చేసి,చేనేత భరోసా పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేయాలని చండూరు మున్సిపాలిటీకి చెందిన చేనేత కార్మికులు శనివారం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. చేనేత కార్మికుల సమస్యలపై నినాదాలు చేశారు. చేనేత రుణమాఫీ ప్రకటించి పది నెలలు అవుతున్నా నేటికి అతిగతి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక కుటుంబానికి నెలకు 2,000 చొప్పున అందించాల్సిన చేనేత భరోసా పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని. ఇందుకు కావలసిన పత్రాలను కార్మికులు సమర్పించారని కానీ నేటికీ నెలలు అవుతున్న పథకం కాగితాలకే పరిమితమైందని తెలిపారు. నెలవారీగా త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద జమ చేస్తున్న మొత్తానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటా పెండింగ్ లో ఉందని వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేనేత రుణమాఫీ విషయంలో ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నిర్లక్ష్యం వీడకుంటే ఆందోళన బాట పట్టక తప్పదని.... ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వో చంద్రశేఖర్,ఆర్ఐ ప్రసన్నలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సేవా సమితి వ్యవస్థాపకుడు రాపోలు ప్రభాకర్, సంగెపు విష్ణుమూర్తి, గజం రాజు, చెరుపల్లి రాజు, గంజి వెంకటేశం, చెరుపల్లి సుదర్శన్, రుద్ర మార్కండేయ, వనం రామకృష్ణ, రావిరాల శ్రీను, కర్నాటి రవి, ఆనందపు యాదయ్య, తిరందాసు బిక్షమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బాలనగర్ పారిశ్రామిక వాడలోని ఎం టి ఏ ఆర్ కంపెనీలో శ్రీ నివాస్ గౌడ్ ఘన విజయం

- కార్మికుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తా
- కార్మికుల హక్కుల సాధనలో రాజీ పడే ప్రసక్తే లేదు
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్




**కూకట్ పల్లి, అక్టోబర్ 25 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ పారిశ్రామిక వాడలోని ఎం టి ఏ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీలో శనివారం జరిగిన కార్మిక సంఘం ఎన్నికలలో బి.ఆర్.టి.యు అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ తన సమీప ప్రత్యర్థి బిఎమ్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు పై ఆరు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రధానంగా మూడు యూనియన్లు పోటీలో పాల్గొన్నాయి. బి ఆర్ టి యు తరపున శ్రీనివాస్ గౌడ్, బి ఎం ఎస్ తరపున రఘునందన్ రావు, సి ఐ టి యు అభ్యర్థిగా చుక్క రామయ్య లు పోటీ చేశారు. మొత్తం 463 ఓట్లు పోలు అవ్వగా శ్రీనివాస్ గౌడ్ కు (బి ఆర్ టి యు )193, రఘునందన్ రావు (బి ఎం ఎస్) 187, సిఐటియు అభ్యర్థి చుక్క రామయ్యకు 83 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా బి ఆర్ టి యు నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సవాల జరుపుకున్నారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. విజయంలో కీలకపాత్ర వహించిన ప్రధాన కార్యదర్శి అభ్యర్థి మాయ రాజయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వారి హక్కులను కాపాడడానికి తాను నిరంతరం శ్రమిస్తానన్నారు. హక్కుల సాధనలో రాజీ పడేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం టి ఏ ఆర్ లిమిటెడ్ కంపెనీలో జరిగిన ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా మాయ రామయ్య ఘనవిజయం

**శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల బాలానగర్ పారిశ్రామికవాడలో ఉన్న ఎం టి ఏ ఆర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో శనివారం యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో కంపెనీ ప్రధాన కార్యదర్శి గా మాయ రాజయ్య సారథ్యంలో కార్మికుల ఆశాజ్యోతి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బి ఆర్ టి యు)తరపున పోటీ చేసి సమీప బిఎంఎస్ అభ్యర్థి మెదక్ ఎంపీ రఘునందన్ రావు పై ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జనరల్ సెక్రటరీ మాయ రాజయ్యను ఇతర నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్, అక్కిరెడ్డి, మాయ బాల నర్సయ్య, కిరణ్, రాజేష్, సుధాకర్, కిశోర్ ఇతర కార్మిక నాయకులు పాల్గొన్నారు.




# సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కి వినతి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరు, ఏడవ డివిజన్లోని గుర్రం గూడా ప్రాంతంలోని టీచర్స్ కాలనీ, సౌభాగ్యలక్ష్మి కాలనీ, బృందావన్ కాలనీ మరియు గుర్రంగూడా ఓల్డ్ విలేజ్ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలపై కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి తో పర్యటించిన గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి. ఈ పర్యటనలో ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలు మరియు రహదారి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ కి కాలనీవాసుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంగూడా కాంగ్రెస్ నాయకులు జక్కడు విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం లింగారెడ్డి, పుట్టగల భాస్కర్, ఐలమ్మ, లక్ష్మీనరసింహ, కాలనీ ప్రెసిడెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.



# చండూరును అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తా...

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరును అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆయన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి శనివారం చండూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. చండూరు పట్టణంలో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఇడికుడ నుండి తెరటిపల్లి వరకు 30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేశారు. చండూరు నుండి తాస్కానిగూడెం వరకు 13 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేశారు. చండూరు పట్టణంలోని శనిగకుంట చెరువును 2.90 కోట్ల రూపాయలతో చేపట్టనున్న సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. చండూరు పట్టణంలో రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన రోడ్డు వెడల్పులో భాగంగా ఉన్నత పాఠశాల వద్ద అడ్డుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ను అక్కడ నిర్మించిన డ్రైనేజీ కాలువను పరిశీలించారు... యజమానులతో మాట్లాడి అడ్డుగా ఉన్న షాపులని తొలగించాలని స్థానిక నాయకులకు అధికారులకు సూచించారు.

# చేవెళ్ల మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్) అక్టోబర్ 25:** చేవెళ్ల మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్,చేవెళ్ల పురపాలక సంఘం కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కమిషనర్ గారు సానుకూలంగా స్పందిస్తూ వారం రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ తో పాటు మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు గంగారం నరేష్, ఉపాధ్యక్షులు దస్తగిరి జనార్ధన్ మల్లేష్ బాల్రాజ్ జంగయ్య మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు



# రైస్ మిల్లర్లు తక్షణమే బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ధాన్యం సేకరణలో జాప్యం చేయొద్దని సూచన

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్,అక్టోబర్ 25:** ప్రస్తుత వానాకాల ధాన్యం సేకరణలో భాగంగా జిల్లాలోని రైస్ మిల్లర్లు తక్షణమే బ్యాంకు గ్యారంటీలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఇంకా బ్యాంకు గ్యారంటీలు సమర్పించని మిల్లర్లు వెంటనే సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాలు కారణంగా ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉన్నందున, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని మిల్లులు ఆలస్యం చేయకుండా వెంటనే దించుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మిల్లులు ధాన్యం స్వీకరణ జరపాలి. రైతుల కష్టానికి న్యాయం చేసే విధంగా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగాలి అని కలెక్టర్ అన్నారు. తదుపరి ఆమె అవంతిపురంలోని



సూర్య తేజ రైస్ ఇండస్ట్రీస్‌ను సందర్శించి, అక్కడ ధాన్యం ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. బాయిల్డ్ రైస్ తయారీ, డ్రైయర్స్ వంటి అంశాలపై మిల్లుదారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి బి. వెంకటరమణ చౌదరి, అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.



# జనం బాటలో జాగృతి జిల్లా నేతలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** సామాజిక తెలంగాణ, సమాన న్యాయం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తల పెట్టిన జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నిజామాబాదు జిల్లాకు అధినేత్రి కవిత వెంబడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డితో పాట రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల శ్రీనివాస్, కార్యదర్శి అర్చన సేనపతి రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తఫా, రామ్ కోటి, బండారి లావణ్యగౌడ్, సోషల్ మిడియా కన్వీనర్ వర్ష, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, బాలాజీ ఉదయ్, ఉండెల బాబురావు, విద్యార్థి విభాగం రాముయాదవ్ నవీన్ గౌడ్ తదితరులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు ఊపిరిగా, బడుగులకు బాసటగా, ఆదివాసులకు, అమరుల కుటుంబా లకు అండగా, నిరుద్యోగులకు మద్దతుగా, సామాజిక న్యాయమే లక్ష్యంగా జనాన్ని జాగృతి చేయడం కోసం ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచుపడం కోసం తలపెట్టిన జనం బాటలో భాగంగా మేధావులతో సమాలోచన చేసి ప్రజలతో మమేకం అయ్యే ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రానికి నూతన ఒరవడిని తీసుకువస్తుందని పాండురంగా రెడ్డి అన్నారు.

## అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని

## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని వాటి పరిష్కారం కోసం రాజీపడేది లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. నార్సింగి జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బైరాగిగూడ కౌశలం సోసైటీ వారు తమ రోడ్డు సమస్యను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరీష్‌గౌడ్ చోరవతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను శనివారం కలిసి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వర్షాకాలంలో సోసైటీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ముఖ్యంగా రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ విషయంలో ఏ విధంగా రాజీ పడకుండా పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజా సౌకర్యార్థం సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా ఆదేశించారు. ఇప్పటికే కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థలు బాగు చేశామని ఇంకా ఏమైనా పూర్తికానీ పనులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. తమ సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కారానికి చోరవ చూపిన ఎమ్మెల్యేకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విజయభాస్కర్‌రెడ్డి, వెంకటేష్, మురళీ, స్వప్న, హారిక, సౌమ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు



- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం. నూతనంగా ప్రారంభించిన మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులను అందరం కలిసి అన్నదమ్ముల మాదిరిగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. అందరూ కలిసి ఐకమత్యంతో అభివృద్ధి పనులకు సహకరించుకోవడం



అభినందనీయమన్నారు. కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డి ఈ ఈనరేష్ కుమార్, ఏఈ శ్రీనివాస్, మాజీ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, నార్సింగి కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు శివారెడ్డి, ఉషారాణి, ప్రవళిక కిరణ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండు రోజుల వ్యవసాయ పుస్తక ప్రదర్శన

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన వ్యవసాయ



పుస్తక ప్రదర్శన శనివారం ముగిసింది. హైదరాబాదు, న్యూఢిల్లీకి చెందిన 8 పుస్తక ప్రచురణ సంస్థలు ఇందులో స్టాళ్ళను ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల చెందిన యూజీ, పీ జీ, పీహెచ్డీ విద్యార్థులు ఈ రెండు రోజుల ప్రదర్శనను సందర్శించారు. దాదాపుగా ఈ రెండు రోజుల్లో 1000 మందికి పైగా విద్యార్థులు ఈ ప్రదర్శనను సందర్శించినట్లు విశ్వవిద్యాలయ గ్రంథపాలకుడు డాక్టర్ వివేకవర్ధన్ తెలిపారు. అలాగే పలువురు అధ్యాపకులు ఈ ప్రదర్శనను సందర్శించి పలు పుస్తకాలను యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో నూ, వివిధ కళాశాలల లైబ్రరీలోనూ కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు అందించారు. మొదటి రోజు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ సిహెచ్ విద్యాసాగర్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఇందులో వ్యవసాయ కోర్సులకు సంబంధించిన, అలాగే వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఈ ప్రదర్శనలో ఉంచారు. వ్యవసాయ పుస్తక ప్రదర్శనను అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ లైబ్రరీ సైన్స్ డాక్టర్ ఎన్ పి రవికుమార్, అలాగే విశ్వవిద్యాలయ గ్రంథపాలకులు డాక్టర్ వివేకవర్ధన్లు సమన్వయపర్చారు. రెండో రోజు ప్రదర్శనలో విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, డీన్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీ పాల్గొని వివిధ పుస్తకాలను వారు పరిశీలించారు.

## కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి

**గండిపేట(క్రైం మిర్రర్):** అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదర్షాకోట్ ప్రాంతానికి చెందిన ఏ.కృష్ణ(45) ఈ నెల 25వ తేదీన ఉదయం 8 గంటల సమయంలో హైదర్షాకోట్ ప్రధాన రహదారికి వచ్చాడు. ఈ సమయంలో వేగంగా వచ్చిన టీఎస్ 13ఈఎస్9396 నెంబర్ గల కారు వేగంగా వచ్చి కృష్ణను ఢీకొట్టింది. దీంతో కృష్ణ కారు కిందకు వెళ్లిపోవడంతో అతడిపై నుంచి కారు వెళ్లింది. కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకోని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చరీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.